COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 10 మార్చి, 2022.

## రైతుల అక్రమ అరెస్టులకు ఖండన

తామరపురుగు నల్లి వల్ల నష్టపోయిన మిర్చి పంటకు ఎకరాకు లక్ష రూపాయలు పరిహారం ఇవ్వాలని, కౌలు రైతులను ఈ – క్రాప్ బుకింగ్‌లో నమోదు చేసి పంట నష్టపరిహారం చెల్లించాలని, దేవాలయ కౌలు రైతులకు శిస్తు రద్దు చేయాలని ప్రభుత్వానికి నివేదించడానికి శాంతియుతంగా ర్యాలీ చేయడానికి వచ్చిన రైతులను, రైతు సంఘ నాయకులను అరెస్టు చేయడాన్ని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి తీవ్రంగా ఖండిస్తున్నది. రాష్ట్ర వ్యాప్తంగా ఒక రోజు ముందే అనేక చోట్ల గృహ నిర్బంధాలు విధించారు. నాయకులను అక్రమంగా అరెస్టు చేశారు. ఈ నిర్బంధ చర్యలను సిపిఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తున్నది.

ఈ సంవత్సరం సుమారు 6 లక్షల ఎకరాలలో తామర పురుగు నల్లి వల్ల మిర్చి పంట పూర్తిగా దెబ్బతిన్నది. ఒక్కొక్క రైతు లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంట చేతికి రాక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అయినా ప్రభుత్వాలు ఇప్పటికీ స్పందించడం లేదు. కౌలు రైతులకు ఈ – క్రాప్ బుకింగ్ చేయకపోవడం వల్ల పరిహారం అందడం లేదు. దేవాలయ భూములు సాగు చేస్తున్న కౌలు దార్లకు మొత్తం నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఈ రోజు విజయవాడ రైల్వే స్టేషన్ నుండి శాంతియుతంగా ప్రదర్శనగా వస్తున్న రైతులను అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికం. అరెస్టు అయిన రైతు సంఘం నాయకులు పి.జమలయ్య, వై.కేశవరావు, వి.కృష్ణయ్య, మర్రాపు సూర్యనారాయణ, కె.వి.వి. ప్రసాద్, ఎం.బ్రహ్మయ్య, డి.హరినాథ్, ఆళ్ళ గోపాలకృష్ణ, డా॥ రాజమోహన్ మరియు రైతులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

నష్టపోయిన మిర్చి పంటకు ఎకరాకు లక్ష రూపాయలు పరిహారం ప్రభుత్వం చెల్లించాలి. కౌలు రైతులకు దేవాలయ భూముల శిస్తు రద్దు చేయాలని, ఈ– క్రాప్ బుకింగ్ నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ముఖ్యమంత్రి మిర్చి రైతుల సమస్యలపై అసెంబ్లీలో ప్రకటన చేయాలని కోరుతున్నాము.

(వి.శ్రీనివాసరావు)
రాష్ట్ర కార్యదర్శి